
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వీరశివాజీ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి పూజలు చేస్తున్న భక్తులు


పెద్దకొత్తపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు, నిర్వాహకులు


వెల్దండలోని రంగనాయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా గణనాథుడికి పూజలు


కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్లలో ..


చారకొండ మండలం జూపల్లిలో ..


తాడూరులో..


లింగాలలో..


ఉప్పునుంతల మండలం దేవదారికుంట తండాలో..

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన వినాయకుడికి గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వాడవాడలో మండపాలను సుందరంగా అలంకరించారు. వివిధ రూపాల్లో గణనాథుడు దర్శనమిచ్చారు.

- జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, హౌజింగ్ బోర్డు, ఎర్రగడ్డకాలనీ, సంతబజార్ పలు ప్రాంతాల్లో రంగురంగుల రూపాల్లో గణనాథులు కొలువుదీరారు.
- కొల్లాపూర్‌లోని తెలుగు వీధిలోని శివగంగ యువకబృంద సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.
- కల్వకుర్తిలో భజనలు, దాండియా ఆటలతో ఆకట్టుకున్నారు.
- యువజన సంఘాలు, భక్త మండలి, వర్తక, వ్యాపార, యువకులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు.
- మన్ననూర్, తెలకపల్లి, కోడేరు, పెంట్లవెల్లి, లింగాల, పెద్దకొత్తపల్లి, చారకొండ, ఉప్పునుంతల, బల్మూర్, అమ్రాబాద్, వెల్దండలలో భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు కొనసాగాయి.


అచ్చంపేట ఉట్కూనేరు వద్ద ..


బల్మూర్ కొండనాగులలో..


తెలకపల్లిలో..


కోడేరు సంత బజారులో..


తాడూరులో..


కల్వకుర్తి ఆంజనేయ స్వామి దేవాలయంలో..


తాడూరు మండలం బలంపల్లిలో పూజలో పాల్గొన్న భక్తులు


మన్ననూరులో..


కొల్లాపూర్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

నేడు ఇంటర్వ్యూలు

బిజినేపల్లి: మండలంలోని పాలెం వేంకటేశ్వర స్వామి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కామర్స్ విభాగం నుంచి ఒక అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రాములు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు శుక్రవారం ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నాగర్‌కర్నూల్ క్రైం: అలుగులోకి దూకి ఓ మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన జిల్లాకేంద్రంలోని కేసరి సముద్రం చెరువు వద్ద గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ఓ మహిళ తన భర్తతో గొడవపడి క్షణికావేశంలో అలుగులోకి దూకింది. ఆమెను రక్షించేందుకు భర్త వెంటనే నీటి ప్రవాహంలో దూకగా స్థానికులు గుర్తించి ఇద్దరిని ఒడ్డుకు చేర్చారు. ప్రవాహం తక్కువగా ఉండటంతో ప్రమాదం తప్పింది. ఘటనకు సంబంధించి ఎస్‌ఐ గోవర్ధన్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి

పెద్దకొత్తపల్లి: నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడు అన్నారు. చిన్నకొత్తపల్లి, జొన్నలబొగుడ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం గురువారం భూమి పూజ, మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నర్సింహ, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్‌రావు, చెన్నయ్య, కొండలయ్య, గోపాల్‌రావు, రమేష్, సుదర్శన్‌రెడ్డి, బాలస్వామి, సలీమ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

కోడేరు: అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేయాలన్నారు.

డిజిటల్ లిటరసీపై శిక్షణ

కందనూలు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ లిటరసీపై జిల్లాలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉన్న 26 పాఠశాలలలోని గణిత, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. డీఆర్పీలు కృష్ణారెడ్డి, జహీర్, జంగయ్య, శ్రీనివాసులు శిక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. 110 మంది వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెస్‌బోర్డులు, ప్లేట్లు పంపిణీ

తిమ్మాజిపేట/లింగాల: ఎన్‌ఆర్‌ఐ ఫోరమ్ ఆధ్వర్యంలో తిమ్మాజిపేటలో గురువారం పాఠశాలల హెచ్‌ఎంలకు చెస్ బోర్డులు పంపిణీ చేశారు. అదేవిధంగా లింగాల మండలంలోని అవుసలికుంట ప్రాథమిక పాఠశాలలో గద్ద కురుమయ్య 70 మంది విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎస్‌ఐ హరి ప్రసాద్‌రెడ్డి, హెచ్‌ఎం పాండురంగం, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్యలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దకొత్తపల్లి:చిన్నకారుపాముల గ్రామానికి చెందిన కౌండిన్య దళ సభ్యుడు రాజశేఖర్‌గౌడు తల్లి ఇటీవల మృతి చెందింది. మండల కౌండిన్య దళం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి గురువారం రూ. 10 వేల ఆర్థికసాయం చేశారు.

కార్యదర్శికి వినతి

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని కార్మికుల నివాస ప్రాంతాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. దళితులు జీరో రావడం లేదని వాపోయారు. కార్మికలు నివాస ప్రాంతాలోనే నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

లింగాల: మోతెవరి లవ్ స్టోరీ సినిమాలో ప్రముఖ పాత్ర పోషించిన లింగాల మండలం అప్పాయపల్లికి చెందిన చిరుత బాలరాజును గురువారం స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్‌రాథోడ్, మాజీ ఎంపీటీసీ కాశీనాథంలు సన్మానించి ఊరుకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కొల్లాపూర్‌లో 31 మి.మీ వర్షపాతం

కొల్లాపూర్: కొల్లాపూర్‌లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు 31.4 మి.మీ వర్షం కురిసింది. రాత్రి నుంచి ఉదయం వరకు వర్షం పడింది. గురువారం కూడా పలుమార్లు వర్షం కురిసింది. వర్షం కారణంగా వాగులు, నాలాలు ఉధృతంగా ప్రవహించాయి.

యూరియా కోసం బారులు


కల్వకుర్తిలో బారులు తీరిన రైతులు

కల్వకుర్తిరూరల్/వెల్దండ/చారకొండ/తిమ్మాజిపేట/లింగాల: యూరియా కష్టాలు అన్నదాతలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. పది రోజులుగా యూరియా కొరత కారణంగా ప్రతిరోజు రైతన్నలు పీఏసీఎస్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గురువారం యూరియా వచ్చిందనే సమాచారంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందల సంఖ్యలో రైతులు కార్యాలయం వద్ద బారులు తీరారు. వర్షం కురుస్తున్న క్యూ లైన్‌లో నిల్చున్నారు. 450 బస్తాల యూరియా వచ్చిందని సీఈఓ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

- వెల్దండ మండల కేంద్రంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య, చక్రవర్తిగౌడు, నాయకులు బాలస్వామి, శశిధర్‌రెడ్డి, పరమేష్‌గౌడు, రాంరెడ్డి, పరమేష్, మట్ట విష్ణుగౌడు, యాదయ్య, సుబ్బయ్యగౌడు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.
- రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి చారకొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చెలమోని కృష్ణ, పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. నాయకులు హరిబాబు, వేణు శర్మ, కామోజి శ్రీకాంత్, చంద్రారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శ్రీరాములు, రవి నాయక్, సందీప్, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.
- తిమ్మాజిపేట మండల కేంద్రంలో రైతులకు ఆగ్రో కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు మధ్య టోకెన్ ప్రకారం యూరి యా పంపిణీ చేశారు. ఒక్కో ఆధార్ కార్డుకు రెండు చొప్పున యూరియా బస్తాలు ఇచ్చారు. రైతులకు సరిపడా 50 టన్నుల యూరియ నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏఓ తెలిపారు.
- లింగాల మండల కేంద్రంలోని పీఏసీఎస్‌కు రెండు లారీల యూరియా రావడంతో వేకువజాము నుంచే రైతులు పోటెత్తారు. రైతులు బారులు తీరడంతో తోపులాటకు దారి తీసింది. దీంతో పోలీసుల బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు.

విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

కల్వకుర్తి రూరల్: యూరియా బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. యూరియా, ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రైవేట్‌లో అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారని వారికి కొందరు రైతులు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు వచ్చారని సమాచారం తెలవడంతో కొంతమంది ఫర్టిలైజర్ దుకాణ యజమానులు మూసి వెళ్లారు. ఏఓ సురేష్, అధికారులు విజయ్ కుమార్, సురేందర్ రెడ్డిలు వివరాలు సేకరించారు.


లింగాల పీఏసీఎస్ దగ్గర యూరియా కోసం ఎగబడుతున్న రైతులు


కల్వకుర్తి పీఏసీఎస్‌లో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

'ఇంటి దొంగలే తప్పుడు ప్రచారం చేస్తున్నారు'



నాగర్‌కర్నూల్: నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో కొంతమంది ఇంటి దొంగలే పార్టీపై, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సరైంది కాదని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలకపల్లి మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డితో పాటు కొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డే ఉంటారన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీపీ రాములు, నాయకులు బసవయ్య, రాజేందర్‌రెడ్డి, గోపాల్, శంకర్, మల్లయ్య, రమేష్, నడిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, చోటేమియా, కావలి ఈదన్న, నీరంజన్, సింగిల్‌విండో డైరెక్టర్లు అచ్యుతారెడ్డి, శ్రీనుగౌడ్ ఉన్నారు.

విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయకపోతే మరో బషీర్‌బాగ్ పోరాటం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆగస్టు 28 బషీర్‌బాగ్ అమరవీరుల దినాన్ని నిర్వహించారు. అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షం నిర్ణయాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో అబ్దుల్లాఖాన్, ఆర్.శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాదిలి రామయ్య, అశోక్, కాశన్న, నాగరాజు కురమయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కొల్లాపూర్/తిమ్మాజిపేట/వంగూరు/తెలకపల్లి: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్త చేశారు. పెన్షన్ల పెంపు, మహిళలు రూ.2500లు ఇస్తామని ఇప్పటివరకు ఊసెత్తడం లేదని విమర్శించారు. అనంతరం ఆర్‌ఐ గోవింద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సందు రమేష్, సాయికృష్ణగౌడ్, తిరుమల్ యాదవ్, ఓరె శేఖర్, పాండు, సాయిప్రకాష్, నర్సింహ, కల్పనారెడ్డి, గడ్డం శ్రీరామ్, చందు తదితరులున్నారు.

- తిమ్మాజిపేటలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యశ్వంత్, బాల్‌రెడ్డి, వెంకటేష్, నాగేందర్, వేణుగోపాల్, రాజశేఖర్‌రెడ్డి, హనుమంతు, శివయాదవ్, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిశ్వంత్, శ్రీశైలం, రంజిత్ పాల్గొన్నారు.
- వంగూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, భీమయ్య, సంతోష్ యాదవ్, సైదులు, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌స్వామి పాల్గొన్నారు.
- ఆరు గ్యారంటీలు అమలు చేయాలని తెలకపల్లి తహసీల్దార్‌కు జాకీర్ అలీకి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.


తిమ్మాజిపేటలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

నేత్రదానంపై అవగాహన అవసరం



నాగర్‌కర్నూల్ క్రైం: ప్రతి ఒక్కరికి నేత్రాదానంపై అవగాహన అవసరమని ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ రవి కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో అత్యధికంగా కంటి శుక్లం వలన చూపు కోల్పోయిన వారే ఎక్కువగా ఉన్నారన్నారు. చిన్న శస్త్ర చికిత్స ద్వారా తిరిగి చూపు పొందవచ్చన్నారు. ఎవరైనా వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యులు కార్నియాను దానం చేయవచ్చని వివరించారు. నేత్రదానం చేయాలనుకునే వారు 7386940480 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఏర్పాటు చేసిన కంటి శిబిరంలో 68 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు. 21 మంది కంటి శుక్లాల శస్త్ర చికిత్స కోసం ప్రత్యేక అంబులెన్స్ వాహనం ద్వారా మహబూబ్‌నగర్ లయన్స్ రాంరెడ్డి ఆస్పత్రికి తరలించనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.వెంకటదాసు, వెంకటస్వామి, బాలాజీ, హెల్త్ ఎడ్యూకేటర్ నర్సింహ ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

కందనూలు: నాగర్‌కర్నూల్ మండలంలోని దేశి ఇటిక్యాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డితో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోట్‌బుక్స్, యూనిఫాంలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎంపీ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డెంగీతో వ్యక్తి మృతి?

తిమ్మాజిపేట: మండలంలోని బావాజిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నిరంజన్(56)మృతి చెందినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల కథనం మేరకు ఈ నెల 24న నిరంజన్ జ్వరంతో బాధపడుతుండటంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం కావడంతో వైద్యులు ఉండరని సోమవారం రావాలని వైద్య సిబ్బంది చెప్పడంతో సోమవారం మళ్లీ ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయమై వైద్యులను సంప్రదించగా ఎలాంటి సమాచారం లేదని వివరించారు. అదేవిధంగా గొరిటకు చెందిన నాలుగేళ్ల బాలిక డెంగీలో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని వైద్యులు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ముక్కిడిగుండం గ్రామానికి చెందిన వడిత్య శక్రు (55) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఎస్‌ఐ హృషికేష్ చెప్పిన ప్రకారం ఈ నెల 26న కుటుంబ కలహాలతో శక్రు పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు కొల్లాపూర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు. అల్లుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తండ్రి మందలించడంతో..

అలంపూర్ రూరల్: మండల పరిధిలోని సుల్తాన్‌పురం గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ గౌడు (25) కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్‌ఐ వెంకటస్వామి తెలిపారు. నవీన్‌కుమార్ గౌడు పెళ్లైనా ఉద్యోగం చేయకుండా ఖాళీగా తిరుగుతుండడంతో తండ్రి మందలించడంతో ఈ నెల 17న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి కర్నూలు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలోని పలు మండలాల్లో గురువారం అధికారులు ఓటరు జాబితాను విడుదల చేశారు. కల్వకుర్తిలో ఎంపీడీఓ వెంకటరాములు, చారకొండలో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఉప్పునుంతలలో ఎంపీఓ వెంకటేష్, వెల్దండలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, తాడూరులో ఎంపీడీఓ అంజనేయులు, తహసీల్దార్ విజయ్‌కుమార్ ఓటరు జాబితాను ప్రదర్శించారు.